సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 29 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# రాజకీయ పార్టీల ప్రలోభాలకి ఓటర్లు లొంగకూడదు

- ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేయాలి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 271వ జ్ఞానమాల సమర్పణ
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): రాజకీయ పార్టీల ప్రలోభాలకి ఓటర్లు లొంగకూడదని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రధాన కూడలి వద్ద గలఅంబేద్కర్ విగ్ర హానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి ప్రగతి బాటలు వేయండి

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



బాలాపూర్, మేజర్న్యూస్ ( ఏప్రిల్ 28): బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కోరారు. ఆదివారం మీర్‌పేట్ మున్సిపాలిటి పరిధిలోని మంత్రాల చెరువు సమీపంలో కాసాని గెలిపించాలని మార్నింగ్ వాకర్స్‌ను ఓటును అభ్యర్థించారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తోడు దొంగలని ఇచ్చిన హామీలు అమలు చేయని రెండు పార్టీలకు ఓటు వేస్తే వృథా అవుతాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్పోరేటర్లు మమత ప్రవీణ్, సిద్దాల పద్మఅంజయ్య, అనిల్ యాదవ్, నాగరాజు, సునిత బాల్‌రాజ్, పంతంగి మాధవిలత శేఖర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి నోటా...బీసీ మాటా...

- పార్టీలకు అతీతంగా ఏకమవుతున్న బీసీలు
- బీసీలు ఏకమైతే కాసాని విజయం ఖాయం
- బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీసీ సంఘాల తీర్మానం
- చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మెజార్టీ బీసీ ఓట్లు బీసీలవే



బీసీ, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (ఏప్రిల్28):చే వెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీలు అందరూ బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలని ఏకమవుతున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో గల బీసీల అందరి నోటా బీసీ నినాదం బలంగా వినిపిస్తుంది. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,బీసీ నేత కాసాని జ్ఞానే శ్వర్‌ను గెలిపించేందుకు పార్టీల కతీత కంగా బీసీ నాయకులు, కార్యకర్తలు ఏకమ వుతున్నారు. ఇప్పటికే పలు బీసీ కుల సంఘాలు బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపిం చాలని కోరుతూ తీర్మానం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజ కవర్గాల్లోని బీసీ సంఘాల నాయ కులు గ్రామాల్లో కుల సంఘాల మీటింగ్‌లు ఏర్పాటు చేసి బీసీ వాదంతో బీసీ నేతకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీ నేత కాసానిని గెలిపిం చుకో వడమే లక్ష్యంగా బీసీలు ముందుండి నడిపిస్తున్నారు. మిగతా 2లో



# అర్ధరాత్రి పొగతో జనం ఉక్కిరిబిక్కిరి



- జనవాసాల్లో ఇష్టారాజ్యంగా పరిశ్రమలకు అనుమతులు
- వెంచర్లు చేసేది ప్లాట్ల కోసం.ఇచ్చేది మాత్రం పరిశ్రమలకు
- కాసుల కోసం ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసిన మున్సిపల్ అధికారులు,నాయకులు
- చర్యలు చేపట్టాలంట్టున్న స్థానికులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్28):

జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రజలు గత కొన్ని రోజులుగా రాత్రి దాటిందంటే చాలు దట్టమైన పొగతో ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. అనుమతులు లేని పరిశ్రమల యాజ మాన్యులు ఇష్టా రీతిన నిర్వహణ చేపట్టడమే స్థానికులకు శాపంగా మారింది. పరిశ్రమల కెమికల్ వ్యర్థాలు, పొగతో కాలుష్యాన్ని నింపుతున్నారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మున్సిపాలిటీ పరిధిలో ప్లాట్ల కోసం ఇష్టారాజ్యంగా వెంచర్లు చేసి వాటి స్థానంలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ సర్వేనెంబర్ 57లో ప్లాట్ల కోసం వెంచర్లు చేశారు,కానీ ఆక్కడ మాత్రం కొన్ని పరిశ్రమలు వెలిసాయి. అక్కడ ఉన్న ఖాళీ స్థలాలలో రాత్రి 11 దాటితే చాలు కెమికల్స్,ప్లాస్టిక్ ను కాల్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అస్సలు జనవాసాలలో పరిశ్రమలకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ పరిశ్రమలు వెలవాదానికి కారణం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులే కారణం అంటున్నారు స్థానికులు. మిగతా 2లో

## ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28 ) ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు.. రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు వారికి నమ్మకాన్ని కలిగించి ప్రజల మన్ననలు పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో హైదరాబాద్ – శ్రీశైలం నేషనల్ హైవే పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. కడ్తాల్ జెడ్పిటిసి దశరథ నాయక్ .జ్యోతి ప్రజ్వలన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆమనగల్లు మున్సిపాలిటీ పరిసర ప్రాంత ప్రజలకు చేరువలో పట్టణంలో మన ప్రాంతవాసి డాక్టర్ శివదంపతుల ఆహ్వానం మేరకు హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో . మండల పరిషత్ అధ్యక్షులు అనిత విజయ్, జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, నాయకులు మా నయ్య .జగన్, క్యాఎష్ణ నాయక్, వూసల పరమేష్, ఖాదర్, కరీమ్, ఫరీద్, ఫెరోజ్, మహేష్, రమేష్, తులసిరామ్, శీను నాయక్, నరేష్, శేఖర్, జంతుక మహేష్, కుమార్, సుధాకర్, నరేష్, గోరేటి జగన్, వస్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రలోభాలకి ఓటర్లు లొంగకూడదు

*మొదటిపేజీ తరువాయి...*

జ్ఞానమాల కార్యక్రమం 271 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుందని వారు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించి ఆయన ఆశయాలను ఆకాంక్షలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతీయులకు ఇచ్చిన గొప్ప వరం ఓటు హక్కు అని, ప్రజలు తమకు నచ్చిన వ్యక్తులను ఓటు హక్కు ద్వారా స్వేచ్ఛగా ఎన్నుకోవచ్చు, కానీ నేటి రాజకీయ పరిస్థితులు విభిన్నంగా మారుతున్నాయి, కుల,మతాల పేరుతో ఓటు రాజకీయాలు చేస్తూ, మద్యం,డబ్బులతో ప్రలోభాలు పెట్టి ప్రజల నుండి ఓట్లు దండుకొని, అధికారం పొందుతున్నారు ఆ తరువాత ప్రజా సమస్యలను,ప్రజలను విస్మరించి అక్రమ సంపాదన, ఆస్తులు పోగు చేయడంపై మాత్రమే దృష్టి పెడుతున్నారు కాబట్టి ప్రజలు తమ అమూల్యమైన ఓటును అమ్ముకోకుండా నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేసినప్పుడే, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సరైన సదుపాయాలు అభివృద్ధి జరుగుతుందని సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేయాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అబ్రహం లింకన్, అంజయ్య, కామగళ్ల బాబు,జడ శ్రీనివాస్,నత్తి విజయ్,ఎండి మోహినుద్దీన్,గరుగుల యాకయ్య,ఏ రాజేష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన వెంటనే కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆదర్శ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ విషయమై కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, కాలనీలో ఎన్ని మీటర్ల డ్రైనేజీ లైన్ కావాలో ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ చేయాలని సూచించారు.

### అర్ధరాత్రి పొగతో

## జనం ఉక్కిరిబిక్కిరి

**మొదటిపేజీ తరువాయి...** ఆ పరిశ్రమల నుండి వేలువడే వేస్టేజ్ కెమికల్స్ ను కాల్చడం వల్ల వచ్చే పొగతో వృద్ధులు,చిన్నారులకు అనారోగ్యాల భారిని పడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. కెమికల్స్ లిక్విడ్ కరిగించడంతో ఇక్కడ పెద్ద ఎత్తున కాలుష్యం ఏర్పడుతుంది. ఇవి వేలువడే సమయంలో దట్టమైన పొగతో దుర్వాసన చెందుతూ, స్థానికులను శ్వాస తీసుకోకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ సమస్యపై ప్రజలు మున్సిపాలిటీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు.చట్ట ప్రకారం జనవాసాలలో అనుమతులు లేకుండా పరిశ్రమలు నెలకొల్పడం తప్పని తెలిసిన, అధికారులు మాత్రం వాటి వైపు కన్నెత్తి చూడరు,వాటి గురించి ప్రశ్నించరు.ఎందుకంటే వాటి ద్వారా వాళ్ళకు మాములు వస్తాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పెద్ద ఎత్తున కెమికల్స్, ప్లాస్టిక్ కాల్చడంతో భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయి.ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో జల్ పల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛమైన గాలి లభించడం కష్టమే అంటున్నారు ప్రజలు.ఇకనైనా అధికారులు అనుమతులు లేని,ఉన్న పరిశ్రమలలో సర్వే చేసి,వ్యర్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు స్థానికులు.

### అనుమతులు లేని పరిశ్రమలను తొలగించాలి : స్థానికుడు



గుద్దేటి బిక్షపతి శ్రీరామ కాలనీ

ప్లాస్టిక్ కెమికల్స్ కాల్చడంతో రాత్రివేళ పొగ కమ్ముకుంటుంది. వాటి నుండి వెలువడే రసాయనాలు గాలిలో కలిసి,ఊపిరి పీల్చడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.ఆగాలి పీల్చడంతో పెద్దలు,చిన్నారులకు క్యాన్సర్, ఊపిరితిత్తులు లాంటి రోగాలు వస్తున్నాయి.అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి.

## అందరి నోటా...బీసీ మాటా...

**మొదటిపేజీ తరువాయి...** అన్ని కుల సంఘాలు ఏకమై బీసీ వాదాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళుతున్నారు.బీసీలు అంద రూ ఏకమై ఏకదాటిపై నిలబడి బీసీ నేతకు ఓట్లు వేస్తే కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయంగా కనిపిస్తుంది.

★పార్లమెంట్ పరిధిలో మెజార్టీ ఓట్లు బీసీలవే....

చేవెళ్ల పార్లమెంట్ మెజార్టీ ఓట్లు బీసీలవే ఉన్నాయి.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని చేవెళ్ల,రాజేంద్రనగర్,శేరిలింగంపల్లి,మహేశ్వరం,వికారాబాద్,తాండూరు,వికారా బాద్ నియోజకవర్గాల్లో అత్యధికంగా బీసీ ఓటర్లు ఉన్నారు.7 నియోజకవర్గాల్లో దాదాపు మొత్తం 29.5లక్షల ఓటర్లు ఉండగా అందులో దాదాపు 16.5లక్షల మంది బీసీ ఓటర్లు ఉన్నారు.మెజార్టీ ఓట్లు ఉన్న బీసీలు మద్దతిస్తే చాలు కాసాని విజయం ఖాయంగా కనిపిస్తుంది.

★ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడు కావడంతో "కాసాని"కి మరింత కలసి వచ్చే చాన్స్....

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ అభ్యర్థి,బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సుపరిచితుడు కావడంతో ఆయన కలిసి వచ్చే అవకాశం కనిపిస్తుంది.కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మెన్‌గా,ఎమ్మెల్సీగా పనిచేశారు.చాలా కాలం రాజకీయాల్లో కీలక పదవుల్లో ఉండటంతో కాసాని జ్ఞానేశ్వర్‌ను గుర్తుపట్టని వారు ఉండరు.అప్పట్లో ఆయన ఎవరిని కాదనకుండా అందరికి సహాయం చేశారు.అప్పటి పరిచయలు కూడా ఇప్పుడు ఆయనకు కలసిరానున్నాయి.

★కులసంఘాలతో సమీక్షలు నిర్వహిస్తున్న "కాసాని"....

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి,బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బీసీ కుల సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావే శాలు నిర్వహిస్తున్నారు.బీసీలుగా తమకు తము ఎందుకు ఓటు వేయాలి,బీసీలకు అధికారం వస్తే ఎలాంటి అభివృద్ధి జరుగుతుందనే విషయాలను తెలియజేస్తున్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలు తమకు తమే ఓట్లు వేసుకుంటే బీసీల గెలుపు సునయసం అవుతుందని తెలుపుతున్నారు.

## ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతే నగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్, జహీర్ భాయ్, కన్నయ్య, అశోక్ , ఉమావతి గౌడ్, రహిమ , కుమార్, బాలమణి పాల్గొన్నారు.

## అపోలో షుగర్ క్లినిక్స్ ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః మణికొండ మున్సిపల్‌లోని రోడ్ నెంబర్ 16. అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన అపోలో షుగర్ క్లినిక్స్‌ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సినియర్ అడ్వైజర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరే షన్ గవర్నమెంట్ ఆఫ్ ఎపి డా. జె. జయప్రకాశ్‌సాయి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ డయాబెటిస్‌తో భాదపడేవారికి చక్కటి వైద్యాన్ని ఇక్కడనుండి పొందవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో దాన్వి హ ల్త్ కేర్ సర్వీస్ సిఈఓ డా. కందుల శ్రీనివాస్‌రెడ్డి, డా. దీప్తి మన్నమ్ కౌన్సిలర్ శ్రీకాంత్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చని బీఆర్ఎస్,బీజేపీలకు

## ఓటు అడిగే హక్కులేదు

### జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): పది సంవత్సరాలలో ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఓటు అడిగే హక్కులేదని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆదివారం మండలంలోని కందుకూరు, మండల కేంద్రంలో రాణప్రతాప్‌రెడ్డి, సరికొండ పాండు, గాదె కుమార్, నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాలలో ఏ ఒక్క హామీని నెరవేర్చని పార్టీలకు బుద్ధి చెప్పాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి భార్టీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు సరికొండ జగన్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ప్రశాంత్ కుమార్, సురసాని రామ్‌రెడ్డి, నిమ్మ శేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పాముల కృష్ణ, సురసాని ప్రతాప్‌రెడ్డి, గడెల అనిల్, శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల కృష్ణ, ఎం.విష్ణు, యాదగిరి, కృష్ణయ్య, జంగయ్య, కె.కృష్ణ, సుభాష్, పాండు, సుధాకర్, రాకేష్, రమేష్, చెన్నయ్య, విజయ్, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి ప్రగతి బాటలు వేయండి



మార్నింగ్ వాకర్స్‌తో సబితాఇంద్రారెడ్డి

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి ● సమన్వయ కమిటీలతో సమిష్టిగా ముందుకెళ్తాం ● పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్



సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నా, పార్లమెంట్లో తెలంగాణ వాణి వినిపించాలన్నా జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ లు అన్నారు. బీఆర్ఎస్ నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా మేడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఒకటవ డివిజన్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు అనుబంధ విభాగాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దీక్షతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే గాకుండా పదేళ్ళ పాలనలో తెలంగాణ దశ, దిశ మార్చి ప్రగతి పథంలో పయనింపజేశారన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆశ్రేణులంతా సమిష్టిగా పని చేయాలని కోరారు. డివిజన్ కమిటీ ఎన్నిక అనంతరం పార్టీ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి సమావేశంలో పాల్గొని ఎన్నికైన సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు ధీటుగా ప్రచారం నిర్వహించి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. అనంతరం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ కార్పొరేటర్లతో కలిసి వివిధ డివిజన్లలో పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.



**1వ డివిజన్ అధ్యక్షునిగా ఆంజనేయులు**

మొదటి డివిజన్ అధ్యక్షునిగా కె. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా జి. గోపాల్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా అక్షిత్ యాదవ్, రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రామకృష్ణ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా రామ్ నాయక్, సలహాదారులుగా చిరంజీవులు, రమణా రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మట్లాడుతూ కలిసికట్టుగా ఐకమత్యంతో పని చేస్తూ మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ మేయర్ వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు నిర్మల, నాయకులు మనోరంజన్ రెడ్డి, శ్యామల సాయిలు, పన్నాబాయ్, ప్రశాంత్ కుమార్, నర్సింహ, కైసర్, వెంకన్న డివిజన్ కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం..

## జిల్లా యువజన నాయకులు కాసాని వీరేశం



సమావేశంలో మాట్లాడుతున్న కాసాని వీరేశం

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28)ః కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం నోటికొచ్చిన హామీలను ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాసాని వీరేశం అన్నారు. మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారకార్యాచరణపై సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత మొదలైందని అన్నారు. అధికారంలోకి రావడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారేవారికి ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. అక్రమాలకు పాల్పడేందుకే నాయకులు పార్టీ మారుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం సీనియర్ నాయకులు అజీమ్ భాయ్, వెంకటయ్య, ధనంజయ్, ఖదీర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



హస్నాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, పీఏసీఎస్ చైర్మన్ కే.శివకుమార్‌గుప్త, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి రాజేందర్, భీములు, మల్లు, భాస్కర్, సయ్యద్ మునీర్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలతో మంచి పోషకాహారంతో పాటు ఆట పాటలతో చదువులు – సిడిపిఓ స్వాతి



విద్యార్థులతో సిడిపిఓ, సిబ్బంది.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 28) : అంగన్‌వాడీ కేంద్రాలతో పిల్లలకు మంచి పోషకాహారం ఇవ్వడంతో పాటు ఆటలు పాటలతో చదువు నేర్పించడం జరుగుతుందని సిడిపిఓ డి.స్వాతి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలోని అంగన్ వాడీ కేంద్రంలో శనివారం టీచర్ ఏ.రజిని ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని స్వాతి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు అన్ని రంగాలలో నైపుణ్యత పెంపోందిస్తున్నామని, పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా క్రమం తప్పకుండా పోషకాహారం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పిల్లలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎన్.సంధ్యారాణి, అంగన్ వాడీ టీచర్లు ఎస్.సరస్వతి, జి.ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ఉడిమేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే.శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



పాత కొడంగల్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాత కొడంగల్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనునాయక్, సుబ్బయ్యనాయక్, సంప్లానాయక్, వర్థ్య గోపాల్‌నాయక్, వాల్యానాయక్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కా సాత్ సబ్ కా వికాష్ అవ్ రేక్ బార్ మోడి సర్కార్




దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 28)ః

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో 12వ భూత్‌లో బిజెపి కార్యకర్తలు ఇంటి ఇంటీ ప్రచారం చేశారు. ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశం అభివృద్ధి అవినీతి రహిత దేశంగా ముందుకు పోతు ప్రపంచ దేశాలు మన వైపు చాటిచెప్పుతున్నా మోడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 12భూత్ అధ్యక్షులు ముద్దంనర్సిహ, 13 భూత్ అధ్యక్షులు కుమ్మరి చిన్నయ్య, బొగం అంజనేయులు, ముద్దంమల్లేష్, నిదురం హన్మయ్య, బంక్క మహేష్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28))ః మండలోని చెల్లాపూర్ ఈర్లపల్లి పీడర్ మెంటేనేజ్ వర్క్సలో భాగంగా సోమవారం 9గంటలనుండి 10గంటలవరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహిపాల్ తెలిపారు ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించలాని అయన కోరారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

-మూడోసారి దేశానికి మోడీయే ప్రధాని
-బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర గ్రామలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకే దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారతదేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీపాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశరక్షన, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే ఇప్పుడు రాహుల్‌గాంధీ టీమ్ దోచుకుంటుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నవీన్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే వృథా

- చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ది మోడితోనే సాధ్యం
- కాంగ్రెస్ అభ్యర్థి లేక అరువు తెచ్చుకున్నారు
- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- కారుదిగి కమలంలో చేరిన తాజా, మాజీ సర్పంచ్



కందుకూరు, మేజేర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తే వృథా అని చేవేళ్ళ పార్లమెంట్ అభివృద్ధి మోడితో సాధ్యమని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం రాచులూరు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారీ, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రయ్య, 10 మంది నాయకులు నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, పున్న భిక్షపతి ఆధ్వర్యంలో కేవీఆర్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం జరుగుతున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని అన్నారు. ఎంపీ ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి లేక అరువు తెచ్చుకున్నారని,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు విఫలమయ్యారని ప్రజలు గుణం పాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు.అందెల మాట్లాడుతూ... మహేశ్వరంలో బీజేపీ పార్టీకి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఏమాత్రం పోటీ కాదన్నారు. చేవేళ్ళ పార్లమెంట్‌లో కేవీఆర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో అంజనేయులు, రవీందర్, శ్రీశైలం, నరేందర్ గౌడ్, భిక్షపతి, జగన్నాథం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఏప్రిల్ 28): పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ విజయానికి ఎదురెలేదని, హస్తం సత్తాను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ ప్రముఖ్ టౌన్షిప్ లో స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కథ ముగిసిందని, అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే బీ ఆర్ ఎస్ భూస్థాపితం అయిపోయిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారంటీల హామీలు సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేకుండా శరవేగంగా అమలు చేస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద వారికి న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ చెప్పే మాయమాటను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కూనీ చేశారన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర సంపాదనను పూర్తిగా దోచుకోవడంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఇంటికి పంపారన్నారు. రాష్ట్రంలో అభివృాఎద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు.కుల, మతాలను అడ్డం పెట్టుకొని కొన్ని రాజకీయ దుష్ట శక్తులు ఓట్లు అడగడానికి వస్తున్నాయని, అలాంటి దుష్ట శక్తులను నమ్మొద్దన్నారు.తమకు ఓటేసి ఆశీర్వదిస్తే అభివృాఎద్ధికి పాటుపడతామని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె హరిత యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, వుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, దాసరి సుధాకర్ఎ రెడ్డి, ల్మటి జెయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదామని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం మండల పరిధిలోని మాధాపూర్, కొలనుగూడ, జబ్బార్‌గూడ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు గారడీగా మారాయని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలో ప్రజా పరిపాలనలో విఫలమయ్యారని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణకు న్యాయం జరగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కోరారు. ప్రచారంలో నాయకులు మోఘనాథ్‌రెడ్డి, సామయ్య, బర్కం వెంకటేష్, కొండల్‌రెడ్డి, జంగారెడ్డి,జైపాల్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయం ఖాయం

### - ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి - రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29).... చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎంపీ రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారంటీలను ప్రజలకు అందించాలని కృాఎషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ అభివృాఎద్ధి కార్యక్రమాలు అందు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి నాయకులు రవీందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, మోహన్, మైముద్, రఘునందన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పని చేయాలి

## ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 28)ఃపార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల పని చేయాలని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దెముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల యూత్ కాంగ్రెస్ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందంటే యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు కీలక పాత్ర పోషించారని అన్నారు. గడిచిన ఎన్నికల్లో మనం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఏ విధంగా అయితే ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయడం జరిగిందో ఇప్పుడు మనం దేశ వ్యాప్తంగా ప్రకటించిన 5 గ్యారెంటీ పథకాలతో పాటు మన పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ పై ఉందని అన్నారు. పదేళ్ళ బి ఆర్ ఎస్, బిజెపి ప్రభుత్వలలో దేశంలో నిరుద్యోగం పెరిగిందని విద్య వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,మనం అధికారంలోకి వచ్చిన 100 రోజులోనే 30 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. అలాగే మన తాండూర్ కు పక్కనే కొడంగల్ లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం తో మన అసెంబ్లీకి కూడా మేలు జరుగుతుందని మనం గ్రహించాలన్నారు. కెసిఆర్ అనే దొంగను ఇంటికి పంపించింది మనమే, త్వరలో నరేంద్ర మోడీ అనే గజదొంగను ఇంటికి పంపించేది కూడ మనమే అని మీరు గుర్తించుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ లో పని చేయడం వల్ల యువకులకు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని, రాజకీయంగా నైతిక విలువలు యూత్ కాంగ్రెస్‌లో పనిచేసే వారికి ఎక్కువగా ఉంటాయని, భవిష్యత్తులో ఎమ్మెల్యేగా మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమెహన్ ,కొనగాల మహేష్ కుమార్ పీసీసీ అధికార ప్రతినిధి తాండూరు ఎన్నికల ఇంచార్జ్, కృష్ణం రాజు చేవెళ్ల పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్, కావాలి సంతోష్ నియోజకవర్గ అధ్యక్షులు, మరియు స్థానిక జడ్పీటిసి ధారసింగ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభా రాణి గారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ కడప ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డీ, గిరిజన మోర్చా నాయకులు సాల్విడ్ విఠల్ నాయక్, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పేదల నేస్తం

- కార్పొరేట్ సంస్థలకే మోడీ ఎర్ర తీవాచిలు పరిచారు
- దేశ సమగ్రత, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



కండువా కప్పి కాంగ్రెస్‌లో ఆహ్వానిస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః హస్తం పేదల నేస్తమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ పాశ శశిరేఖ బుచ్చి యాదవ్, పార్టీ 25వ డివిజన్ నాయకులు రాజ్ కుమార్,సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... మోడీ నేతృత్వంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలు బలోపేతం అయ్యాయి తప్పితే పేద వర్గాలు మరింత దిగజారి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పేదలు, రైతులు మరింత దిగజారి పోతున్నారని విమర్శించారు. దేశ రక్షణకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలు పణంగా పెట్టారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ అన్ని వర్గాలకు చేరువయ్యిందన్నారు. మల్కాజిగిరి లోకసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు.

నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను నిలువరించి కట్టడాలను తొలగించేలా అధికారులకు ఆదేశాలిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, పార్టీ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజు -యాదవ్, మణిరాం నాయక్, లక్ష్మణ్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్‌ఎస్ పార్టీకి బిగ్ షాక్

- బీజెపీలో చేరిన తాజా మాజీ సర్పంచులు
- చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం



బీజెపీలో చేరిన మాజీ సర్పంచులు.

నవాబుపేట్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28):చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సొంత మండలం నవాబుపేట్‌లో బీఆర్‌ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం సమక్షంలో బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా రత్నం వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.బీజేపీలో చేరిన వారిలో గేట్‌వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం,కడిచెర్ల మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాదారం మాజీ సర్పంచ్ అంజయ్య,పూలపల్లి మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, కేశవపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,వట్టిమీనంపల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,పూలమాడ మాజీ సర్పంచ్ సుభాన్‌రెడ్డిలు ఉన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం, అసెంబ్లీ నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న బిజెపి నాయకుల ప్రచారం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ఃచేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా కుల్కచర్ల మండలంలో బిజెపి నాయకుల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఆదివారం మండల పరిధిలోని అల్లాపూర్, అల్లాపూర్ తండాలో మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సరైన న్యాయం జరగాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని చెప్పారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థిక పురోగతిని సాధించిందని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, సీనియర్ నాయకులు మోనాచారి, బిచ్చన్న, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన భీమయ్య, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, అల్లాపూర్ బిజెపి నాయకులు బోయ బుగ్గయ్య, బోయ వెంకటయ్య, రాతికింది రాజు, యువ నాయకులు పోమాల నరేష్, పోమాల వెంకటేష్, ఉప్పరి శంకర్, అల్లాపూర్ హుసున్య నాయక్, దుముష నవీన్, బోయిని శేఖర్, పోమాల లక్ష్మణ్,సందని బంధయ్య, సందని అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నవాబుపేట మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



నవాబుపేట్,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 28 ): మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట నాయకులు ఆనందం, కైసర్, వెంకటేష్ ,పాండురంగం, శ్రీనివాస్ ,మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

-ఫహాద్ కన్స్ట్రక్షన్స్ కార్యాలయంను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) ఃస్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఫహాద్ కన్స్ట్రక్షన్స్ కార్యాలయం ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలను నాణ్యమైన సేవలందించి వారి మన్ననలు పొందాలన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టేటప్పుడు నాణ్యత పాటించాలని నిర్వాహకులు సూచించారు. ఈకార్యక్రమంలో సివిల్



ఇంజనీర్ మహమ్మద్ ఫరీద్, తెలంగాణ సొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీసర్పంచ్ మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, టీపీసీసీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఆశ్వక్‌అలీ, వసీం, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్‌పాషా, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఖాజాపాషా, మహ్మద్ నజీర్ పాషా తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి పార్టీని గెలిపిస్తాయి

## శంకర్పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ వాసుదేవ్



శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ అభివృాఎద్ధి కార్యక్రమాలే బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని శంకర్పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జి వాసుదేవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో బిజెపి పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎలాంటి అభివృాఎద్ధి కార్యక్రమాలు చేసిందో ప్రజలకు తెలుసని అన్నారు. 60 సంవత్సరాలు చేయని అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలు అభివృాఎద్ధి చేసి చూపించారని అన్నారు. ప్రజలందరూ దేశాన్ని ప్రపంచంలో మొదటి స్థానంలో నిలబెట్టబోతున్న బిజెపి పార్టీ వైపే ఉన్నారని ఆయన తెలిపారు. రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ నాయకులు వీరేందర్, బి జే వైఎం అధ్యక్షులు లోకేష్, కేశవ్, శ్రీనివాస్, హరి గౌడ్, శివ గౌడ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది

-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించాలి - కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి



శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) రాబోయే ప్రతి సంవత్సరాలు రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే అభివృాఎద్ధి కార్యక్రమాలను చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గత పాలకులల కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, రాష్ట్రాన్ని అభివృాఎద్ధి వైపు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పై ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని నెరవేరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకరమ్మ విట్టలయ్య, పద్మ భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి మరియు యూత్ నాయకులు కాంత్ రెడ్డి, రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## రెస్టారెంట్ ప్రారంభించిన ప్రకాశ్ గౌడ్



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః అందరికి అందుబాటులో ఉండే విధంగా చక్కటి ఆహారాన్ని అందించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని సిని కొరియోగ్రఫి ఆని మాస్టర్ నూతనంగా అల్కాపూర్ మణికొండ లో నూతనంగా రెస్టారెంట్ ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణారెడ్డి, మల్లేష్, జయరాజ్ కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించండి

నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): చేవేళ్ళ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించాలని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయేపల్లి రాఘవేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం ముఖ్యకార్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు,. వచ్చే పార్లమెంట్ ఎన్నికోల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాని కోరారు, కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ విద్యాభారతీ విద్యాలయం ప్రారంభోత్సవం



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): విద్యాభారతి విద్యా విజ్ఞాన కేంద్రం( విబీవికె) ఇంటర్నేషనల్ పాఠశాలను ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ చాలక్ మాన్యశ్రీ డాక్టర్. మోహన్‌జీ భగవత్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, కాలనీ వాసులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) : వేసవిలో అంబలిని తాగితే శరీరానికి చలువ చేసి ఆరోగ్యం బాగుంటుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వవార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, కిస్మత్‌పూర్ నివాసి హితేష్‌రావులు అన్నారు. కిస్మత్‌పూర్‌లో ఉచిత అంబలి కార్యక్రమాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, శరీరం డీ హైడ్రేడ్ కాకుండా నీటిని తాగాలన్నారు. దీంతో పాటు వీలైతే అంబలిని స్వీకరించాలన్నారు. కిస్మత్‌పూర్‌లో ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నామని, ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, సాయినాథ్, చరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నేతలు

### పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః తాండూరు పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆ పార్టీ లో చేరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు వెల్లడించారు. మైనార్టీ నాయకులైన జవిద్, చంద్ బైతొ పాటు మరి కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు పార్టీలోకి వచ్చిన వారికీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ధరసింగ్, అభీబ్ లలా, రావుఫ్, బాల్ రెడ్డి, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28)ః దోమ మండలపరిధిలో ని పాలేపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ చాకలి రవికుమార్ కుమారుడి మరియు కుమార్తె పుట్టు పంచల కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడి. ఈ కార్యక్రమంలో మణికంఠ, మల్లికార్జున్, నరేష్, చందు, రాకేష్, విష్ణు, శశికుమార్, కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పి. రామచంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి



దోమ, మేజర్న్యూస్ (ఎప్రిల్ 28)ః దోమ మండలపరిధిలోని గుముడల్ గ్రామంలో సాతులూరి మల్లమ్మసాయప్ప కుమారుని బుగ్గయ్య వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. రామచంద్రారెడ్డి,ఆర్. గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుమారుడు నరేష్ నాయక్, జైపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి అంజలయ్య, బాలరాజ్, జర్నలిస్ట్ బోయిన్ చెన్నయ్య, రమేష్ తదిరులు పాల్గొని ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 28)ః చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటు పథకాలు అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపుతో అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రాజు చేతులమీదుగా మోమిన్ పేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా దుర్గం చెరువు కృష్ణ, ఉపాధ్యక్షులుగా బందయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్గా జయచంద్ర, జాయింట్ సెక్రటరీగా సుఖేందర్ లను బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన నియామక పత్రం అందజేశారు.

# వ్యాపారాలను కాపాడుకునేందుకే రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు

- బీఆర్ఎస్‌కు మోసం చేసిన రంజిత్ రెడ్డిని ఓడించి... కాసానిని గెలిపించండి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం ప్రారంభించిన యాదయ్య



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య.



నవాబుపేట్,మేజర్న్యూస్(ఏఫ్రిల్280ఃతన వ్యాపారాలను కాపాడుకునేందుకే ఎంపి డా.రంజిత్ రెడ్డి పార్టీ మారారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం ఆయన బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరపున మండల పరిధిలోని బంగారు మైసమ్మ ఆశీస్సులు తీసుకొని ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలో కలిసి మండల పరిధిలోని మామ్దాన్‌పల్లి,కుమ్మరి గూడ, గేట్ వనంపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.కెసిఆర్ ఇవ్వని హామిలను కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్, షాదీ ముబారక్, రైతులకు రైతు బీమా, రైతు బంధు, లాంటి ఎన్నో కార్యక్రమాలన అందించిన ఘనత కేసిఆర్ కు దక్కిందని ఆయన తెలిపారు.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను 100 రోజులలో పూర్తి చేస్తామని చెప్పి నాలుగు నెలలు గడిస్తున్నప్పటికిని ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాట దాటిస్తూ ఏదో ఒక సాకు చెబుతూ కాలం వెళ్లదీస్తుందన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తే వృధా అవుతుందని అని అన్నారు.

కావున ప్రజలు ఆలోచించి బడుగు,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఉమ్మాడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా పనిచేసి ప్రతి గ్రామానికి నిధులు వచ్చేలా కృషి చేసిన బిసి బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్,ఎంపిటిసి దయాకర్ రెడ్డి, విజయ్ కుమార్, రత్నం, శ్రీనివాస్, నాయకులు ప్రకాశం, డెక్క మానయ్య, రామచంద్రయ్య, బుచ్చయ్య, పరమానం దం, ఏసుదాస్, శాంతి కుమార్, రాఘవేందర్, మధు కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపంతో ఉరి వేసుకుని భర్త మృతి

కోటపల్లి,మేజర్న్యూస్(ఏప్రిల్ 28):భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కోటపల్లి మండలం బార్వాద్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం.... కోటపల్లి మండలం బార్వాదు గ్రామానికి చెందిన పెద్దోళ్ల గొల్ల నరసింహులు (45 ) మృతి, గత 20 రోజుల క్రితం అదే గ్రామంలో అక్రమ సంబంధం పెట్టుకున్న ఓ మహిళతో బైకుపై వెళుతూ ప్రమాదవశత్తు కిందపడి చేతుకు గాయమైన విషయమై మృతుడు నరసింహులు తో కట్టుకున్న భార్య గొడవకు దిగి నువ్వు ఇప్పటికైనా మారు లేదంటే నేను పుట్టింటికి వెళ్ళిపోతాను అని ఎంతగా చెప్పినా భార్య మాట వినకపోవడంతో తాను పుట్టింటికి వెళ్ళిపోయి ఏ మాత్రం తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన నర్సింలు శనివారం తెల్లవారుజామున గ్రామంలోనే ఓ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు.

★ నా భర్తను చంపి చెట్టుకు కట్టారు. అనుమానంతో బాడీని తీయనియ్యని భార్య...

తన భర్త నరసింహులు ను అక్రమ సంబంధం పెట్టుకున్న వారే చంపి ఉరివేసినారని భార్య లలిత చెట్టు నుంచి భర్త శవాన్ని తీయవద్దని, నా భర్త చావుకు కారణం ఎవరు అనేది తీర్చిన తర్వాతే శవాన్ని కిందికి దింపాలని పోలీసులకు అడ్డు తగిలింది. ఏదైనా అనుమానం ఉంటే పోస్టుమార్టం లో తేలుతుందని చెప్పినా వినకపోగా పోలీసులు డాగ్ స్క్వార్డ్స్ ను రప్పించారు. డాగ్ స్క్వార్డ్స్ తో పరిశీలించిన ఎలాంటి అనుమానం రాకపోగా భార్య లలిత ఫిర్యాదు మేరకు మృతుడి శవాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించగా మృతుడే ఉరివేసుకొని మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో భార్య లలిత శాంతించింది.అనంతరం శవాన్ని కుటుంబీకులకు అప్పగించడం జరిగిందని ఎస్సై స్రవంతి తెలిపారు.



# పరిగి సమస్యల పరిష్కారం కొండాకే సాధ్యం

### కొండా సంగీతారెడ్డి... ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి సతీమణి కొండా సంగీత రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపి ఎంపీ అభ్యర్థి సతీమణి కొండా సంగీత రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః

పరిగి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే సత్తా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రమే ఉందని ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పరిగి నియోజకవర్గంలోని ఇబ్రహీంపూర్, గడి సింగాపూర్ గ్రామాలతో పాటూ పరిగి టౌన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ.... పరిగి నియోజకవర్గంలో ప్రజలు సరైన రోడ్లు, సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో అర్హులకు పెన్షన్లు, పక్కా గృహాలు అందాల్సి ఉందని ఆమె చెప్పారు. వారందరి సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పరిష్కరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. బీజేపీలోకి భారీగా చేరికలు... సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంగా భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు నమోదవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. ఆదివారం పరిగి నియోజకవర్గంలో కొండా సంగీతారెడ్డి ఆధ్వర్యంలో యువకులు, మహిళలు, భారతీయ జనతా పార్టీలో చేశారు. వారికి కాషాయ కండువ కప్పి బీజేపీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నరేంద్రమోదీకి అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపి ఎంపీ అభ్యర్థి సతీమణి కొండా సంగీత రెడ్డి.



## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి సమక్షంలో 200 మంది చేరిక**



కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): మీర్‌పేట్ కార్పోరేషన్ 35వ వార్డు నుండి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు కాంటెస్టెడ్ కార్పోరేటర్ కె.సురేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా చల్లా మాట్లా డుతూ... భవిషత్‌ను దృష్టిలో ఉంచుకుని వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమైన విషయం అని అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్ధి రంజిత్‌రెడ్డి విజయానికి ప్రతి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో కె.సుధాకర్, శ్యామ్ కుమార్, మురళి, నరేష్, అంజయ్య, భాస్కర్, జీవర త్నం, వెంకటేష్, క్రాంతి, వినోద్,కనకయ్య, సురేష్, విష్ణు, అర్జున్, శివసాయి, రాజేష్, శ్రీనాథ్, అరుణ్, రాజ్ గౌతం, జంగయ్య, రామ్‌కుమార్, కిరణ్, రామన్న, లక్ష్మ య్య, శంకరయ్య, భిక్షపతి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిఘా ఉన్నా నిలుపుదలలేదు

**• మండలంలో యదేచ్చగా సాగుతున్న అక్రమ ఇసుక దందా • చాటు,మాటు అక్రమంగా సాగిస్తున్న వ్యాపారం • అధికారులకు సవాళ్లుగా మారిన చీకటి వ్యాపారాల నియంత్రణ చర్యలు • ఎట్టింపు లేకపోతే సహజ వనరులకు ప్రమాదమే అంటున్న ప్రజలు • అక్రమాలను నియంత్రించాలని వేడుకోలు**



దంపింగ్ చేసి ఉన్న ఇసుక.



ఫిల్టర్ చేస్తున్న ఇసుక.



ట్రాక్టర్ ద్వారా అమ్మడానికి సిద్ధంగా ఉన్న ఇసుక.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):
కుల్కచర్ల మండలంలో అక్రమ వ్యాపారాలకు అడ్డుఆదుపు లేకుండా పోతోంది అడిగేవారు లేక అడుగడుగునా రోజురోజుకు అడ్డదారుల్లో సంపాదించుకునే వారు కుప్పలు తిప్పలుగా వెలుస్తున్నారు. ఈ మధ్య కాలంలో మండలంలో జోరుగా సాగిస్తున్న అక్రమ ఇసుక వ్యాపారంపై రెవెన్యూ, పోలీసుల నిఘా ఉన్నప్పటికీ, అవేమి లెక్క చేయని అక్రమ వ్యాపారస్తులు రాత్రి వేళల్లో చాటుమాటున ఫిల్టర్ ఇసుక దందాను జోరుగా రవాణా సాగిస్తున్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండా, రాంపూర్, ఇప్పాయిపల్లి, కుసుమ సముద్రం, అనంతసాగర్, పుట్టపహాడ్, బొమ్మిరెడ్డిపల్లి, అంతారం, గ్రామాలలో జోరుగా కొనసాగుతున్న ఫిల్టర్ ఇసుక వ్యాపారాలను అధికారులు నిఘా నీడలో ఉంచినప్పటికీ అధికారుల్లో కొందరి సహాయ సహకారాలతో రహస్య మంతనాలు జరిపి అక్రమాల మంత్రాన్ని నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నారు. దాంతో చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రంగానికి, మండలంలో నిలుపుదలలేని అక్రమ వ్యాపారం ఒక సవాలుగా మారింది. చీకటి వ్యాపారాలపై అధికార యంత్రాంగం ఎంత నిఘా పెంచినప్పటికీ అక్రమాలను నియంత్రించే ఆయా శాఖల్లో సంవత్సరాల తరబడి ఒకే దగ్గర పాతుకు పోయి విధులు నిర్వహిస్తున్న పలు అధికారుల సహాయ సహకారాల వల్లే అక్రమాల నియంత్రణకు ఆటంకం అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రకృతి విరుద్ధమైన పనులను నియంత్రిం చకపోతే సహజ వనరులకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందని ప్రజలు, విశ్లేషకులు, ప్రకృతి ప్రేమికులు, హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా నియం త్రణ శాఖల అధికారులు చర్యలు చేపట్టి అక్రమ వ్యాపారాలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

## యాచారంలో లక్ష్మి ప్రియ ట్రేడర్స్ ప్రారంభం

**మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 28): యాచారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ (ప్రొపైటర్) తలారి మల్లేష్ ఆధ్వర్యంలో లక్ష్మి ప్రియా ట్రేడర్స్ షాపును బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ఆదివారం ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రా మాల ప్రజలకు బిల్డర్స్. నాణ్యమైన. సరసమైన అతి తక్కువ ధరలకు సిమెంటు స్టీలు అమ్మబడును. వ్యాపారస్తులు. ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. పచ భాష. ఓరుగంటి యాదయ్య గౌడ్. నేనావత్ శంకర్ నాయక్. మండలి గోపాల్. బొల్లంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో వార్ వన్ సైడ్

**• కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం • రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించడం ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లికి చెందిన 300 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ప్రచారంలో విశేష స్పందన వస్తుందన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమన్నారు. ఈ మేరకు బూత్ లెవల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో శ్రమించాలన్నారు. ఎన్నికల వేళ బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై అనవసర అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వారి ప్రచారాన్ని తిప్పిగొడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టాక రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు మొద్దు ధర్మపురి ముదిరాజ్, శిషుపాల్‌సింగ్, తారాసింగ్, కుమ్మరి శేఖర్, గణేష్‌సింగ్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరామ్ ముదిరాజ్, కొండె సాయికుమార్ యాదవ్, మంగలారం శ్రీకాంత్, పార్మల మధుయాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కల్లబొల్లి మాటలు చెప్పి బీజేపీ పార్టీ నీ ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బిఅర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు తాండూరు పట్టణములోనీ వినాయక కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం నాడు రాత్రి తాండూరు సెగ్మెంట్ స్థాయి బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... హామలు చేయలేని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ప్రజలను నిలువుగా మోసం చేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు కావడం లేదు అని అన్నాను ఏ ఒక్క పథకం అమలు చేయకుండా ఇప్పుడు మళ్లీ మళ్లీ మోసం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. అడ్డదిడ్డంగా కరెంట్ కోతలు ఉండడంతో రైతులు నాన అవస్థలు పడుతున్నారని ఆయన చెప్పారు. చేవెళ్ల నుంచి బిఅర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న బీసీ ముద్దు బిడ్డా జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. బీసీ ల కోసం నిరంతరం కాసాని జ్ఞానేశ్వర్ ఎంతో శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశం కాసాని జ్ఞానేశ్వర్ తనయుడు కాసాని వీరేశం, బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు నర్సింహులు, శ్రీనివాస్ చారి, విజయ్ కుమార్, విఠల్ నాయక్, ముస్తప్పా, రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రాజు గౌడ్, రాజప్ప, తో పాటు సెగ్మెంట్ లోనీ వివిధ మండలాల కు చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





సమావేశంలొ మాట్లాడు తున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

## బిజెపి గిరిజన మోర్చా మండల ఉపాధ్యక్షుడిగా నేనవత్ రాజు నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):భారతీయ జనతా పార్టీ కుల్కచర్ల మండలం గిరిజన మోర్చా మండల ఉపాధ్యక్షుడుగా ఘనపూర్ అనుబంధ గ్రామమైన గొప్యానాయక్ తండాకు చెందిన రాజు నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ నియామక పత్రం అందజేశారు. అనంతరం రాజు నాయక్ ను ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ... నాపై నమ్మక ంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నన్ను గుర్తించి బాధ్యతను అప్పగించిన గిరిజన జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్, ఘనపూర్ సర్పంచ్ జయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రయ్య, వార్ల ఆంజనేయులు, చీపిరి శ్రీనివాస్, మేకల హనుమంతు, దండు ఆంజనేయులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్ బట్టి శంకర్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 28): ఎదులాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ బట్టి శంకర్ శనివారం బిజెపిలో చేరారు. మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో ఆయన కాషాయ కండువా క ప్పుకున్నారు. బట్టి శంకర్‌తో పాటుగా ఆ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపాలిటీలోని 22వ వార్డులో స్థానిక నాయకులు మేడ కల్యాణి శ్రీనివాస్ రావు అధ్వర్యంలో ఆదివారం అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన గురించి వివరిస్తూ, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం 22వ వార్డులోని అసోసియేషన్ సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలియచేసారు.

## హిల్స్ వ్యూ కాలనీ సమీపంలోని రెడీమిక్స్ ప్లాంట్‌పై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 28):

ఇండ్ల సమీపంలో ఏర్పాటు చేసిన రెడీమిక్స్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులకు పట్టకపోవడం విచారకరమని, దీనిపై కాలనీ వాసులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నామని హిల్స్ వ్యూ కాలనీ వాసులు హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండల కాచవాని సింగారం ముత్వెల్లిగూడ పరిధిలోని హిల్స్ వ్యూ కాలనీ వాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలుపుతూ తమ కాలనీ సమీపంలోని రెడీమిక్స్ నుండి పెద్ద ఎత్తున శబ్దాలతో పాటు దుమ్ము కాలనీలోకి చేరుతుందని, దీని ద్వారా శ్వాసకోస వ్యాధుల భారిన పడుతున్నామని పేర్కొన్నారు. రెడీమిక్స్ ఇచ్చే లంచాలకు అధికారులు తలొగ్గి తమ సమస్యను పట్టించుకోవడం లేదని, కాలుష్య నియంత్ర ణ మండలి అధికారులు సహితం పట్టించుకోకపోవడం విచారకరమని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రెడీమిక్స్‌పై చర్యలు తీసుకోకుంటే కాలనీ వాసులం ఏకమై నేడు రెడీమిక్స్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొంపల్లి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందింది

### : చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్

కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వేలాది కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టరని, ఎప్పటికప్పుడు వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీ, పార్కులను అభివృద్ధి చేశామని, ఆ అభివృద్ధిని కాంక్షిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిని మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కోరారు. ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఆర్ఎ స్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అశ్విని కాలనీ, నూజివీడు కాలనీలలో మున్సి పాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే

- ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామస్తులు



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): యాలాల మండలం పరిధిలోని పేర్కంపల్లి గ్రామంలో భీరప్ప విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు,రాష్ట్ర నాయకులు జడ్పీటీసీ ధారాసింగ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): దోమ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన తమ్మలి అనసూయ ఆదివారం మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా ట్రస్ట్ సభ్యుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో హరీశ్వర్,మహేష్, శ్రీనివాస్, నవీన్,నందు,సికిందర్,సుభాష్ చంద్రబోస్, సంజు, శ్రీశైలం, వినయ్, గణేష్, శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని తెలియచేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ హిందువుల ప్రతినిధి కాదా..? కొండా

హైదరాబాద్, మేజర్ న్యూస్ :

రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. బీజేపీ శ్రేణులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. యూపీలో బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతి ఇరానీకి భయపడే రాహుల్ గాంధీ వాయనాడ్ కు పారిపోయారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయన్న కారణంగానే రాహుల్ గాంధీ అక్కడి నుంచి పోటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కూడా తన వెంట నాలుగు లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభ్యున్నతికి ఎలాంటి కృషి చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలనలో నరేంద్రమోదీ సర్కారు మాత్రమే ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిందని ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలోనూ బీజేపీదే హవా..

తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 12 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతను సాధించబోతున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని.. కానీ సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పప్పులు ఉడకవని ఆయన స్పష్టం చేశారు. ఇక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, రాఘవేంద్రనగర్, ఆరాంఘర్, మైలార్ దేవ్ పల్లి ప్రాంతాల్లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏయూలో ఫ్యాకల్టీకి సమర్థవంతమైన మార్గదర్శకత్వంపై సెషన్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 28): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీకి సమర్థవంతమైన మార్గదర్శకత్వంపై సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా డాక్టర్ అర్చన నందూరి హాజరై విద్యార్థుల కెరీర్ మెరుగుపరచడం, విద్యార్థి-అధ్యాపకుల సంబంధాన్ని మెరుగుపరచాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎస్ఓఈ డాక్టర్ వి.విజయ్‌కుమార్, డాక్టర్ జి.విష్ణుమూర్తి, డాక్టర్ ఎస్.మధు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ జె.హిమబిందు, ప్రియాంక, ఇతర సీఎస్ఇ అధ్యాపకులు పాల్గొన్నారు.